వైఎస్ఆర్

తెలుగు స్కాలర్ మనోహర్‌కు వైవీయూ డాక్టరేట్

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ స్కాలర్ పిల్లిముక్కల మనోహర్‌కు వైవీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. తెలుగు శాఖ ఆచార్య జి. పార్వతీ పర్యవేక్షణలో 'రాయలసీమ నవల - దళిత జీవన చిత్రణ (1981 నుండి 2015 వరకు)' అనే అంశంపై పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంధాన్ని విశ్వ విద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వైవీయూ విసి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం అధ్యయనం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ ధ్రువీకరించారు. ఈ మేరకు మనోహర్‌కు డాక్టర్ ప్రొసిడింగ్స్‌ను వైవీయూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్‌రెడ్డి జారీ చేశారు. స్కాలర్ మనోహర్ రాసిన పలు పరిశోధన పత్రాలు జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా పరిశోధకుని వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ్ రెడ్డి, తెలుగు శాఖ ఆచార్యులు, పరిశోధనక విద్యార్థులు అభినందించారు.

రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి మార్పు

భాస్కర్‌రావు స్థానంలో అరవ శ్రీధర్
చక్రం తిప్పిన రూపానందరెడ్డి?

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రైల్వేకోడూరు

రైల్వేకోడూరు జనసేన టికెట్‌ను అరవ శ్రీధర్ దక్కించుకున్నారు. ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. రైల్వేకోడూరుకు యనమల భాస్కర్‌రావు పేరును ప్రకటించారు. అప్పట్లో ఎవరికీ తెలియని వ్యక్తికి టికెట్ ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో జనసేనలో అంతర్మథనం నెలకొంది. ఆయన అభ్యర్థిత్వంపై సర్వేల్లో సానుకూలత రాలేదు. మిత్రపక్షమైన తెలుగుదేశం వైపు నుంచి కూడా అనుకూలత లేకపోవడంతో మరింత

లోతుగా అధ్యయనం చేశారు. ప్రత్యామ్నాయ అభ్యర్థి ఎంపికపై దృష్టి సారించింది. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ఓబులవారిపల్లె మండలంలోని ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ టికెట్ పేరు అనూహ్యంగా తెరపైకి రావడం దక్కడం చర్చనీయాంశంగా మారింది. జనసేన రైల్వేకోడూరు అభ్యర్థిత్వం మార్పుపై సీరియస్‌గా దృష్టి సారించింది. టిడిపి అభ్యర్థికి ఆర్థిక, అంగ, అనుచర బలం కలిగిన ముక్కావారిపల్లికి చెందిన టిడిపి రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పావులు కదిపినట్లు తెలుస్తోంది. వైసిపి తరుపున ఐదవ విడత ఎన్నికల బరిలో నిలిచిన కొరముట్ల శ్రీనివాసులుకు ధీటైన అభ్యర్థిగా కూటమి తరుపున స్థానికుడు, అందరికీ పరిచయం కలిగిన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను నిలబెట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.

వైసిపి అరాచకాలకు భయపడేది లేదు

- నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి నాయకులకు చంపడం, నరకడం వచ్చు, సొంత బాబాయిని చంపిన వీళ్లకు మనం ఒక లెక్క కాదు. నేను కడపకు వచ్చానంటే టిడిపి కార్యకర్తలు అండగా ఉన్నారని ధైర్యంతో వచ్చా అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్‌లో మృతిచెందిన చంద్రాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని భార్య రామలక్ష్మమ్మకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రం భూ ఆక్రమణలు, కల్తీ మద్యం, ఇసుక మాఫియా, గంజాయి అక్రమ విక్రయాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. మండుటెండను సైతం లెక్కచేయని మీ అభిమానానికి నా నమస్కారాలు అన్నారు. చంద్రబాబు రాష్ట్రం కోసం రాత్రింబవళ్లు ఎలా కష్టపడ్డారో మీకు బాగా తెలుసని చెప్పారు. మరో ఐదేళ్లు చంద్రబాబు సీఎంగా ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందేదో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీకి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు పేర్కొన్నారు. పైగా రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పక్కనున్న రాష్ట్రాలకు వెళ్లిపోయాయని చెప్పారు. వైసిపి రాక్షస పాలనలో టిడిపి కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని తెలిపారు. వైసిపి చేసే ప్రతి తప్పును చంద్రబాబుపై నెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో టిడిపి కార్యకర్తలు సై అంటే సై అనేలా ముందుకొచ్చి నిజాన్ని గెలిపించాలని కోరారు. టిడిపి జెండాను ఎగరేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం ప్రొద్దుటూరులోని పెద్ద శెట్టిపల్లి గ్రామానికి వచ్చారు. ప్రొద్దుటూరు మండలం పెద్ద శెట్టిపల్లె గ్రామంలోని ఒకటవ వార్డు మెంబర్ కూరపాటి రాధా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నారా భువనేశ్వరి, కూరపాటి రాధా ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం రూ. 3 లక్షలను కూరపాటి రాధా కుటుంబ సభ్యుల పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ పత్రాలను రాధా కుటుంబ సభ్యులకు భువనేశ్వరి అందజేశారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.



రామలక్ష్మమ్మకు హామీ పత్రాన్ని అందజేస్తున్న నారా భువనేశ్వరి

నారా భువనేశ్వరిని కలిసిన మడక చక్రధర్

కడప : నారా భువనేశ్వరికి కడప విమానాశ్రయంలో తొగటవీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్ ఘన స్వాగతం పలికారు. ఆనాడు చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించేందుకు గురువారం నారా భువనేశ్వరి కడపకు వచ్చారు. విమానాశ్రయంలో ఆమెకు మడక చక్రధర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న మడక చక్రధర్

ఘనంగా విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ల : పట్టణంలోని బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి స్వగృహంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బద్వేల్‌లోని వివిధ మండలాల నుంచి వైసిపి నాయకులు గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాశినాయన జడ్‌పిటిసి సత్యనారాయణరెడ్డి, మండల నాయకులు బాల గురవి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రభు, చెంచి రెడ్డి, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఖాజా మొహిద్దీన్

కడప : కడప జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్ కాజా మొహిద్దీన్‌ను నియమించినట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ బాషా తెలిపారు. నియామక పత్రాన్ని గురువారం పార్టీ కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ చేతుల మీదుగా మొహిద్దిన్‌కు అందజేశారు. తన నియమాకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

8న కడప బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - కడప

ఈనెల 8న ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు కడప బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చీఫ్ ఎన్నికల అధికారి పెద్దిరెడ్డి జయరామిరెడ్డి గురువారం ప్రజాశక్తితో మాట్లాడుతూ తెలిపారు. కడప బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈనెల 2 నుండి 3 వరకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరిగిందన్నారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జీ.వి.రాఘవరెడ్డి, బొగ్గుల గుర్రప్ప నాయుడు, ప్రధాన కార్యదర్శి పదవికి కూడా వై. టి. జె. కెనడీ, వి. చంద్రవదన, జాయింట్ సెక్రెటరీ-2, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి ఎన్. చిన్నయ్య, జె. విజయకుమార్ నామినేషన్లు వేసినట్లు తెలిపారు. స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఈనెల 4న సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిందని తెలిపారు. అనంతరం పోటీలో ఉన్న వారి పేర్లను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పెద్దిరెడ్డి జయరామిరెడ్డి ప్రకటించారు. ఈనెల 8న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కడప జిల్లా కోర్టు ఆవరణలో గల కడప బార్ అసోసియేషన్ హాలులో పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఎన్నికలలో 639 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చీఫ్ ఎన్నికల అధికారి పెద్దిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగే లాగున ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. **'బార్' ఎన్నికల్లో నలుగురు ఏకగ్రీవం..** కడప ఆర్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) ఎన్నికల్లో భాగంగా నామినేషన్, ఉపసంహరణ అనంతరం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కొందరు ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. వారిలో ఉపాధ్యక్షులుగా పి. చంద్రమోహన్, కోశాధికారిగా ఎం.వి. సుబ్బరామయ్య, లైబ్రరీ సెక్రటరీగా పి. నాగభూషణం, సెక్రటరీ-1 గా ఏ. రవీంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైటన్లు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పెద్దిరెడ్డి జయ రామిరెడ్డి పేర్కొన్నారపు. పై తెలిపిన నాలుగు పదవులకు వీరు నలుగురు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వీరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. ఎన్నికైన నలుగురు తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

పి.చంద్రమోహన్

ఎం.వి.సుబ్బరామయ్య

పి.నాగభూషణం

రవీంద్రారెడ్డి

ఫుడ్‌నేషన్ టిఫిన్ హోటల్‌ను ప్రారంభిస్తున్న అంజాద్‌బాషా

వ్యాపార రంగంలో రాణించాలి : డిప్యూటీ సిఎం

కడప : హోటల్ రంగంలో రుచి, శుచి, శుభ్రత పాటించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. ఫుడ్ నేషన్ గ్రూప్స్ అధినేత కె.ఎం. రషీద్ ఖాన్ కడపలో తన రెండవ బ్రాంచ్ ఫుడ్ నేషన్ టిఫిన్స్ ప్యూర్ వెజ్ హోటల్‌ను కడప నగరం రాజారెడ్డి వీధిలో ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మనసా ఇన్ ప్రొప్రైటర్ కె. చిన్నపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ చిన్న వయసులోనే రషీద్ ఖాన్ హోటల్ రంగంలో మంచిగా రాణిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు, వైసిపి పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు కూడా ఫుడ్‌నేషన్ టిఫిన్స్ ప్యూర్ వెజ్‌హోటల్‌ను సందర్శించారు.

శ్రీనివాసులు హత్యపై సిట్ ఏర్పాటు

కడప అర్బన్ : పెండ్లిమర్రి మండలం యాదవాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు హత్య కేసు దర్యాప్తును ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అడిషనల్ ఎస్‌పి వెంకట్రాముడు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పెండ్లిమర్రి ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డిని విఆర్‌కు అటాచ్ చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేందుకు ఎస్‌పి సిట్ పోలీసు బృందం ఏర్పాటు చేశారు. భూకబ్జాదారుల దౌర్జన్యాలకు శ్రీనివాసులు బలి అయ్యారని వాపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ సంఘటనపై పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన కూడా చేశారు. కేసులో వాస్తవాలు బయటికి తీసేందుకు ఎస్‌పి సిట్ ఏర్పాటు చేశారు.

ఎస్ఐ, తహశీల్దార్‌పై కేసు నమోదు చేయాలి

కడప అర్బన్ : పెండ్లిమర్రి మండలం యాదవపురం గ్రామానికి చెందిన ఆదిముల శ్రీనివాసులు యాదవ్ హత్య సంఘటనకు సంబంధించి ఎస్ఐ, తహశీల్దారుపై కూడా కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగయ్యయాదవ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప్ యాదవ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు త్రివిక్రమ్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ వివాదాన్ని పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ అగ్రవర్ణాల వారికి వత్తాసు పలికారని విమర్శించారు. దోపిడీ, దౌర్జన్యాల ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని చెప్పారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదవర్గ సభ్యులు గంగా సురేష్, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ యాదవ్, మల్లికార్జున యాదవ్, రెడ్డయ్య యాదవ్, హత్యకు గురైన శ్రీనివాసులు యాదవ్ తల్లిదండ్రులు రెడ్డమ్మ, చిన్న సుబ్బరాయుడు, తమ్ముడు వెంకటేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి షర్మిల బస్సుయాత్ర

8 రోజులు..ఏడు నియోజకవర్గాల్లో ప్రచారభేరి
కాశినాయన మండలం నుంచి ప్రారంభం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/వేంపల్లె/కాశినాయన

పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం నుంచి జిల్లాలో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ నెల ఐదు నుంచి 12వ తేదీ వరకు కడప పార్లమెంట్ పరిధిలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ప్రతి రోజూ బస్సుయాత్ర ఉదయం 9.45 గంటల నుంచి రాత్రి 9.45 గంటల వరకు ప్రచారం సాగనుంది. ఐదవ తేదీన బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, గోపవరం మండలాల కేంద్రాల మీదుగా ఎన్నికల ప్రచారం సాగనుంది. ఆరు. బద్వేల్, అట్లూరు, కడప, ఏడున దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, ఎనిమిదిన కమలాపురం, వల్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లి, 10న చక్రాయపేట, వేంపల్లి, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, 11న తొండూరు, యర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం, 12న జమ్మలమడుగు, పెద్దముడియం, ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల పర్యటనతో బస్సుయాత్ర ముగుస్తుంది. బస్సుయాత్రలో షర్మిలతో పాటు పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, బద్వేలు నియోజకవర్గం అభ్యర్థి విజయజ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కూడా ఉంటారు. షర్మిల చేపట్టే బస్సు యాత్రకు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు, బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి కోరారు. రాబోవు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపించాలని కోరారు. ఇటు కేంద్రంలో, అటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చే విధంగా ప్రజలు అందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నేటి పర్యటన వివరాలిలా...

బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండలంలోని అనుగంపల్లె వద్ద శుక్రవారం ఉదయం 9.30 గంటలకు బస్సుయాత్ర ప్రారంభం అవుతుంది. ఇటుకలపాడు, సావిశెట్టిపల్లె, ఆకుల నారాయణపల్లె, వరికుంట, బాలయ్యపల్లె మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రమైన నర్సాపురానికి చెరుకుంటుంది. గొటివారిపల్లె, గంగన్నపల్లె, మిద్దెలు గ్రామాల మీదుగా కలసపాడు మండలంలోకి చేరుకుంటుంది. కలసపాడులో సెయింట్ పాల్ చర్చిని మధ్యాహ్నం 3 గంటలకు సందర్శిస్తారు. అనంతరం మహానందిపల్లె, మామిళ్ళపల్లె, లింగారెడ్డిపల్లె, శంకవరం క్రాస్, మార్కాపురం మీదుగా సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్ళకు చేరుకుంటుంది. అక్కడ నుండి బి.కోడూరు మండలం పాయలకుంట్ల మీదుగా రాత్రి 7.45కు బద్వేలుకు బస్సుయాత్ర చేరుకుంటుంది. అక్కడ నుండి అట్లూరు మీదుగా కడపకు చేరుకుటుంది.

ఇంజినీరింగ్ అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ సూర్యసాయిప్రవీణ్‌చంద్

పనులు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ గురువారం పరిశీలించారు. గురుకుల విద్యాపీఠ్, జిల్లా కోర్ట్, ఎస్‌బిఐ కాలనీలో నిర్వహిస్తున్న స్టోమ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు. గురుకుల విద్యాపీఠ్ వద్ద స్టోమ్ వాటర్ వర్క్స్ పనుల నాణ్యతను తనిఖీ చేశారు. డ్రైన్ ప్రారంభంలో ప్లాస్టిక్ చెత్త చేరకుండా మెష్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ సమీపంలోని పనులను వెంటనే పూర్తి చేయాలని, పోలింగ్ స్టేషన్లకు వచ్చే పౌరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మ్యాన్‌హోల్స్ పరిశీలించి అందులో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్, సిఎన్‌డి వేస్ట్ వెంటనే క్లియర్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌టిసి గ్యారేజ్ వద్ద జరుగుతున్న డ్రైన్ పనులను పనులను పరిశీలించారు. సరైన ఎర్త్ వర్క్ చేయాలని అధికారులకు సూచించారు. నాగార్జున స్కూల్ దారిలో ఉన్నటువంటి డ్రెయినేజీ నిండిపోయి రోడ్డుపైకి మురుగు నీరు ప్రవహించడానికి గమనించిన కమిషనర్ గల్ఫర్ మిషన్ ద్వారా క్లియర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచనలను ఇచ్చారు. స్లాబ్ సరైన క్యూరింగ్ చేయాలని, పనులు పూర్తయిన తర్వాత చెత్తాచెదారాన్ని తొలగించాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. పనులు పూర్తయిన తర్వాత రోడ్డును సక్రమంగా పునరుద్ధరించాలని ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్, ఆఫీసర్స్ క్లబ్ ఎదుట ఉన్నటువంటి డ్రెయినేజీపై స్లాబ్స్ వెంటనే ఏర్పాటు చేసి పనులను పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను, కాంట్రాక్టర్ వారికి సూచనలను ఇచ్చారు. అనంతరం 47వ డివిజన్‌లో పెన్షన్ పంపిణీ విధానాలను పరిశీలించారు. అనంతరం ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ వారితో సమావేశంలో పాల్గొని స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, తాగునీటి సంబంధిత సమస్యలపై చర్చించారు.

ఫ్లెక్సీలు తొలగించడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలో మూడు వేర్వేరు ప్రాంతాలలో కట్టిన ఫ్లెక్సీలను తొలగించడంపై కడప రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పీస్ గ్రూప్స్ విద్యా సంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వై.ఎస్. షర్మిల కడప పర్యటనలో భాగంగా కడప అధికారుల అనుమతి తీసుకుని, డబ్బులు కట్టి మూడు ప్రాంతాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఫ్లెక్సీలు ఫ్రేమ్‌లో కొయ్యలతో సహా తీసుకెళ్లారని చెప్పారు. ఫ్లెక్సీలు తీయడంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇలాంటి చర్యలు చేయడం బాధాకరమన్నారు. భారతదేశం లౌకిక దేశం అన్నారు. ప్రజల పక్షాన మాట్లాడే ప్రతిపక్షాన్ని గొంతు నొక్కే విధంగా ప్రస్తుతం పరిపాలన కొనసాగుతుందని చెప్పారు. ఫ్లెక్సీలు కట్టేందుకు రెండవ తేదీ నుంచి ఆరో తేదీ వరకు పర్మిషన్ ఉన్నప్పటికీ తొలగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజల కోసం మాట్లాడే గొంతు ప్రతిపక్షాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని పిలుపునిచ్చారు.



సిఐకి ఫిర్యాదు చేస్తున్న గౌస్‌పీర్

వాలంటీర్ వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదు

కడప అర్బన్ : వాలంటీ వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ అన్నారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు చేసే వాలంటీర్లకు టిడిపి వ్యతిరేకమని పేర్కొన్నారు. రెచ్చగొట్టి లబ్ధి పొందాలని వైసిపి చూస్తుందని చెప్పారు. ఎన్‌టిఆర్ పెన్షన్ పథకాన్ని ప్రారంభిస్తే చంద్రబాబు రూ.200 నుంచి రూ.2వేలు చేశారని తెలిపారు. ఏడాదికి రూ.250 పెంచుకుంటూ 5 సంవత్సరాలకు వెయ్యి పెంచారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 4వ తేదీ పూర్తయినా ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వైసిపి ప్రభుత్వం జీతాలు, పెన్షన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శివారెడ్డి, డాక్టర్ ఆదర్శరెడ్డి, బిసి అధ్యక్షులు ఆటో బాబు, చలపతి, షబ్బీర్ హుస్సేన్ భవాని ఆచారి పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మన్నూర్ అక్బర్

సంపత్‌కుమార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సభ్యులు

దాతృత్వానికి మారుపేరు 'సి.కె.సంపత్ కుమార్'

ప్రజాశక్తి - కడప అర్బన్

సి.పి.బ్రౌన్ సాహితీ యజ్ఞం నిర్వహించిన ప్రదేశంలో బ్రౌన్ జ్ఞాపకార్థం భాషా పరిశోధన కేంద్రం ఉద్భవించడానికి ప్రధాన కారకులైన సి.కె.సంపత్ కుమార్ దాతృత్వానికి మారుపేరని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం సి.కె.సంపత్ కుమార్ 22వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామప్రసాదరెడ్డి మాట్లాడుతూ 1976లో జిల్లా రచయితల సంఘం సభలకు వచ్చిన ప్రముఖ కవి ఆరుద్ర, ఆచార్య జి.ఎన్.రెడ్డి, బంగోరె అప్పటి కలెక్టర్ డాక్టర్ పి.ఎల్.సంజీవరెడ్డిని కలిసి సి.పి.బ్రౌన్ సాహిత్య యజ్ఞం జరిపిన స్థలంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయాన్ని నిర్మించమని కోరారన్నారు. కలెక్టర్ డాక్టర్ పి.ఎల్.సంజీవరెడ్డి అందుకు పూనుకుని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మల్లెమాల వేణుగోపాల రెడ్డిని, కార్యదర్శి డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రిని వెంటబెట్టుకొని వెళ్ళి స్థల యజమాని సి.ఆర్.కృష్ణస్వామిని కలిసి, శిథిలాలుగా ఉన్న బ్రౌన్ బంగళా 20 సెంట్ల స్థలాన్ని సి.పి.బ్రౌన్ జ్ఞాపకచిహ్నంగా నిర్మించే గ్రంథాలయానికి విరాళంగా ఇవ్వమని కోరారని, సి.ఆర్.కృష్ణస్వామి పెద్దమనసుతో అంగీకరించడం విశేషమన్నారు. అలా మాట ఇచ్చిన కృష్ణస్వామి 1978లో మృతిచెందగా ఆయన కుమారుడు సి.కె.సంపత్ కుమార్ తండ్రి మాటకు కట్టుబడి 1989, అక్టోబర్ 21న 20 సెంట్ల స్థలాన్ని బ్రౌన్ స్మారక గ్రంథాలయం కోసం రిజిస్టర్ కూడా చేయించారన్నారు. ఆ తర్వాత సంపత్ కుమార్ సి.పి.బ్రౌన్ మెమోరియల్ ట్రస్టుకు అధ్యక్షులుగా ఉండి గ్రంథాల య నిర్మాణానికి, అభివృద్ధికి చాలా సహకరించారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, పరిశోధన కేంద్రం జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్. వెంకట రమణ, జి.రంగ, యు.రాజేష్ కుమార్, కె.విజయకుమారి, పి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైవీయూ ప్రధానాచార్యులు రఘునాథరెడ్డి

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) గురువారం 75 వ కళాశాల వార్షికోత్సవాలు, క్రీడా ఉత్సవాల నిర్వహణ ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అధ్యక్షత వహించి తొలుత మాట్లాడారు. 75 సంవత్సరాల కళాశాల అభివృద్ధిని వివరించి, వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన యోగివేమన యూనివర్సిటీ ప్రధానాచార్యులు ఆచార్య రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కెరీర్ పై దృష్టి నిలపాలని, ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో కొత్త అవకాశాలను పొందాలని సూచించారు. ఈ ఉత్సవాల నిర్వ హణ సందర్భంగా నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ గీతా లాపనతో కార్య క్రమం ముగిసింది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహారీ
శుక్రవారం (సా)	శనివారం (ఉ)
6.31	4.54

ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ఎంఇఒ నాగపద్మలత

పాఠశాలకు బోధన సామగ్రి వితరణ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మండలం ఎన్.ఎర్రబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుంకులుగారిపల్లె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామానికి చెందిన ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన గోరంట్ల వాసుబాబు ఆర్థికసాయంతో పాఠశాలకు బోధనా సామగ్రి, సైన్స్ ప్రయోగశాల పరికరాలను వితరణ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ నాగ పద్మలత బోధన, సైన్స్ ప్రయోగశాల పరికరాలకు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మైనపురెడ్డి నాగలక్ష్మీదేవి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ నాగపద్మలత మాట్లాడుతూ గోరంట్ల వాసు బాబు అమెరికాలో స్థిరపడినప్పటికి మాతృదేశం మీద మమకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల పురోగతికి బోధన, సైన్స్ పరికరాలను వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ యువత స్వచ్ఛందంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మండల ఉప విద్యాశాఖ అధికారి నరహరి శర్మ మాట్లాడుతూ విద్యార్థులు బోధన సామగ్రి, సైన్స్ ప్రయోగశాల పరికరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సుంకుల వారి పల్లె కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దాన గుణం గొప్పది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అవసరార్థుల అవసరం తీర్చేందుకు ఉపకరించే దానగుణం గొప్పదని ప్రాణదాత సేవాసమితి సభ్యులు అడ్వకేట్ సుమంత్ అన్నారు. సమితి ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి జ్ఞాపకార్థం దాతలు మల్లేల లక్ష్మీకాంతమ్మ, మల్లెల రాజారాంరెడ్డి, మల్లె ఝాన్సీరాణి సహకారంతో పేదలు, నిస్సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ దాతృత్వం చాలా గొప్పదన్నారు. కార్యక్రమంలో పాణ్యం వెంకటేశ్, తలారి ఓబులేసు, సునీల్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అన్నం అందజేస్తున్న దాతలు

క్రైం కార్నర్

సీజ్ చేసిన బంగారు ఆభరణాలతో సిఐ శ్రీకాంత్, సిబ్బంది

రూ.54 లక్షల బంగారు ఆభరణాలు సీజ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ ఉత్తర్వులు మేరకు డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో గురువారం సిఐ శ్రీకాంత్, ఎస్ఐ మంజునాథ రూ.54 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని వాసవి సర్కిల్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన నేలటూరు ఉబేదుల్లాకు చెందిన కారులో 830 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తించారు. ఉబేదుల్లా వద్ద బంగారు ఆభరణాలకు సంబంధించిన బిల్లులు లేనందున సీజ్ చేశారు.

మినీలారీ నుంచి కింద పడి క్లీనర్ మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలోని కొర్రపాడు గ్రామం వద్ద మినీలారీలో నుండి క్లీనర్ కందుల నాగేష్ (32) మృతి చెందినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం నక్కలపల్లె గ్రామానికి చెందిన నగేష్ ఐచర్ లారీ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. చీనీ కాయల లోడు కోసం గురువారం మండలంలోని కొర్రపాడు గ్రామానికి వచ్చేందుకు పాత కొర్రపాడు రోడ్డులో వస్తుండగా ఐచర్ లారీని గుంతలో ఎక్కించడంతో కుదుపులకు వెనుక ఉన్న క్లీనర్ నగేష్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్‌లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి..

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై కుందూ బ్రిడ్జి సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కర్నూలులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. మైదుకూరు నానుబాలపల్లెకు చెందిన పందిటి చెంచయ్య (56) ప్రొద్దుటూరు నుంచి మైదుకూరుకు వెళుతుండగా వెనుక వైపు వచ్చిన కారు ఢీకొంది. ఈ సంఘటనలో చెంచయ్యకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స కోసం ప్రొద్దుటూరు ఆస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు చెంచయ్య

డెమో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని కొత్త గుంటపల్లి గ్రామానికి చెందిన బత్తల రాజేష్ (30) గురువారం ఉదయం 7:30 గంటలకు నంద్యాల నుంచి కడపకు ప్రయాణిస్తున్న డెమో రైలు వద్ద రైలును ఢీకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని అంబవరం పంచాయతీలోని కొత్తగుంటపల్లి గ్రామానికి చెందిన బత్తల రాజేష్ 7 గంటల సమయానికి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై రైల్వేస్టేషన్ వద్దకు చేరుకున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్ సమీపంలోనే టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి 7:30 గంటల సమయంలో తోటి ప్రయాణికులు చూస్తుండగానే డెమో ట్రైన్ వస్తుండగా ట్రైన్‌కు ఎదురుగా వేగంగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృత దేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చనిపోయిన రాజేష్

సేంద్రియ ఎరువుకు భలే గిరాకీ

సేంద్రియ ఎరువును ట్రాక్టర్‌లో తరలిస్తున్న రైతులు

ప్రజాశక్తి - చాపాడు

సేంద్రియ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఆ మేరకు గ్రామాల్లో సేంద్రియ ఎరువుకు గిరాకీ పెరుగుతోంది. జంవుతుల నుంచి తయారయ్యే ఎరువుకు డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్‌కు రైతులు ముందుగా సేంద్రియ ఎరువులను సిద్ధం చేసుకుంటున్నారు. ఆవులు, గేదెల పేడను నిల్వ ఉంచిన దిబ్బలను సేంద్రియ ఎరువులుగా రైతులు వినియోగించడం తెలిసిన విషయమే. ఇంతకుముందు రైతులు రసాయనిక ఎరువుల వాడకంపై ఆసక్తి చూపడంతో సేంద్రియ ఎరువుల వినియోగం తగ్గింది. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయంపై రైతుల ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా జంతువుల పేడను పంట పొలాలకు అధికంగా ఉపయోగిస్తున్నారు. ఎరువుల దిబ్బలను కొనుగోలు చేసి పంట పొలాలకు తరలిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి కూడా రైతులు ఎరువుల దిబ్బలను కొనేందుకు వస్తున్నారు. ట్రాక్టర్ ఎరువుల పేడ రూ.5 వేల నుంచి రూ.6వేల వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. రైతులకు ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడంతో పంట పొలాల చదును, ఎరువు సేకరణ వంటి వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. కుందూ పరివాహక గ్రామాల్లో పసుపు నూర్పిడి పనులు సాగుతున్నాయి.

రెండోరోజూ పింఛనుదారుల అవస్థలు

ప్రజాశక్తి - ఖాజీపేట

వృద్ధాప్య, వితంతు, విభిన్నప్రతిభావంతుల పింఛనుదారులు రెండోరోజు గురువారం కూడా అవస్థలు పడ్డారు. ఉదయమే పింఛన్ పంపిణీ చేయాల్సి ఉండగా సమయపాలన పాటించకుండా సిబ్బంది రోజులాగే విధులకు హాజరయ్యారని, తమను ఇబ్బందులు గురి చేశారంటూ లబ్ధిదారులు వాపోయారు. కనీసం మంచినీరు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఎండలు మండుతున్నా కనీసం నీడ ఉండేలా ఏర్పాట్లు చేయలేదన్నారు. కూర్చొడానికి సౌకర్యాలు కల్పించలేదని లబ్ధిదారులు ఆరోపించారు. సచివాలయ సిబ్బంది తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన చెందారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండల తీవ్రతకు తాము తట్టుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారని ఆరోపణలున్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తమ ఇబ్బందులు అధికారులు కనిపిస్తాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఖాజీపేట-2 సచివాలయంలో పింఛన్ పంపిణీ అస్తవస్తంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఆలస్యంగా పింఛన్ పంపిణీ చేస్తున్నారని మరికొందరు ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి మే, జూన్‌లోనైనా తమ కష్టాలు తీర్చాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఖాజీపేట-2 సచివాలయం వద్ద లబ్ధిదారుల రద్దీ

ఎంవిఆర్ వల్లే సాగునీటి రంగంలో పట్టు : ఎంపీ

మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తనకు సాగునీటి రంగంలో పట్టు రావడానికి కారణం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి అని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. తన దగ్గర నుండి చాలా నేర్చుకున్నానని ఎంపీ తెలిపారు. డాక్టర్ ఎంవి రమణారెడ్డి 80వ జయంతి సందర్భంగా గురువారం ఆయన కుటుంబసభ్యులు, అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ.. తాను ఎంపీ కాకమునుపే చాలాసార్లు ఎంవిఆర్‌ను కలిశానని, ఆయన అనుభవాల్లోని మాటలు తెలుసుకొని చాలా నేర్చుకున్నానన్నారు. ఎంవిఆర్‌ను కలిసిన సందర్భంలో కొన్ని పుస్తకాలు తనకు ఇచ్చారని, అందులో రాయలసీమ కన్నీటి గాథలు చదివానన్నారు. తాగు, సాగునీటి రంగాల్లో ఆయన నేర్పిన పాఠాలే తనకు ఇంత పట్టునిచ్చాయన్నారు. ఎంవిఆర్ తన పుస్తకాలు, మాటల ద్వారా ఎంతో మందికి జ్ఞానాన్ని నింపారన్నారు. జగనన్న మీద ప్రేమతో 2019 ఎన్నికల్లో ఆయన ఆరోగ్యాన్నిఫణంగా పెట్టి ప్రతి ఇంటికి తిరిగి వైసిపి గెలుపునకు సహకరించారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రమణారెడ్డి మరణం లేనివారని పేర్కొన్నారు. వ్యక్తికి మరణం ఉంటుంది కానీ, అక్షరానికి ఉండదన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు మల్లెల మురళీధర్ రెడ్డి, అప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, మాజీ ఎంపిపి రాజారాంరెడ్డి, ఎంవిఆర్ అభిమానులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తుల కోసమే 'వేగ'

ప్రజాశక్తి - వేంపల్లె

నాణ్యమైన ఉత్పత్తుల కోసం వేగ రైతు ప్రొడ్యూసర్ సంస్థ పని చేస్తుందని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రిజిస్టర్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేగ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని గురువారం ఎంపీ, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ వినూత్నమైన వ్యవసాయ పరిజ్ఞానం కోసం, నాణ్యమైన అధిక వ్యవసాయ ఉత్పత్తుల కోసం వేగ కంపెనీ పని చేస్తుందన్నారు. రైతులచే, రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వేగా అన్నారు. త్వరలోనే 50 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. చాలామంది రైతు ప్రొడ్యూసర్ సంస్థలు పెడుతున్నారరే కానీ, సమైక్య స్ఫూర్తి లేకపోవడంతో విఫలం అవుతున్నట్లు చెప్పారు. కొత్త ఆలోచనతో వేగ రైతు ప్రొడ్యూసర్ సంస్థను రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. వేగ కంపెనీ ఎండి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ సతీష్‌కుమార్ రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచనేని శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

వేగ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

ప్రచారంలో వైసిపి నాయకులు

ప్రలోభాలకు ఓటర్లు మోసపోవద్దు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పార్టీలు పెట్టే ప్రలోభాలకు ఓటర్లు మోసపోవద్దని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో గురువారం వైసిపి తరపున ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. చంద్రబాబు ప్రజలకు చేసేదేమీ లేదన్నారు. ఇప్పటికే సిఎం జగన్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. రాష్ట్రంలోని పెండింగ్ పనులన్నీ పూర్తి కావాలంటే మళ్లీ వైసిపి గెలిచి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కొనసాగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

డీజిల్ బంకును ప్రారంభిస్తున్న వైఎస్ కుటుంబ సభ్యులు

బివిఎస్ఆర్ డీజిల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

తొండూరు మండలం తేలూరు గ్రామ సమీపంలో ఉన్న బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డీజిల్ బంకును గురువారం మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మదన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి వారికి ఘనస్వాగతం పలికారు. ప్రారంభ అనంతరం వారిని సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - దువ్వూరు

ఎస్పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు దువ్వూరు పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దువ్వూరు, కానగూడూరు, కృష్ణంపల్లి, నారాయణపల్లి, ఇడమడక, బుక్కాయపల్లి, ఎర్రబల్లి, నేలటూరు గ్రామాల్లో మైదుకూరు డిఎస్పి టి.వెంకటేశులు, రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో దువ్వూరు ఎస్ఐ ఎస్.శ్రీనివాసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

అంధుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ఉన్న కచేరీ రోడ్డు శ్రీ వీర అంధుల ఆశ్రమంలో తిరుపతి జిల్లా రేణిగుంట మండలం అత్తూరు గ్రామ వాస్తవ్యులు ముచ్చేలి మునిరామిరెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన పెద్దల్లుడు మల్లం హరికృష్ణారెడ్డి, కూతుర్లు శ్రావణి, సంధ్య, మనవరాలు గీతాన్విత, మనవళ్లు రుద్రవీర్ వెంకటపతి, కియాన్ష్‌రెడ్డి నిత్యావసరుకులను అందజేశారు. ప్రతి సంవత్సరం అనాథాశ్రమాలకు ఆయన జ్ఞాపకార్థంగా సహాయాన్ని అందిస్తున్నామని దాతలు పేర్కొన్నారు.

భూపేష్‌రెడ్డితో చల్లా రాజగోపాల్ యాదవ్

టిడిపిలో చేరిన చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

అన్నదాత, పేద విద్యార్థుల చదువులకు అండ, రాష్ట్రవ్యాప్త యాదవ సంఘాల్లో తనకంటూ ఓ గుర్తింపు పొందిన వ్యక్తి చల్లా రాజగోపాల్ యాదవ్ గురువారం మూడు వేల మందితో టిడిపిలో చేరారు. వైసిపికి పనిచేసిన చల్లా రాజగోపాల్ యాదవ్ కడప టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ వరద రాజులరెడ్డిని చాలామంది పెద్దాయన అని పిలుచుకుంటారన్నారు. 85 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా తాను కూడా టికెట్ రేస్‌లో ఉన్నానంటూ ప్రజల అభిమానంతో సంపాదించారన్నారు. తనపై ఉన్న అభిమానం చూపే ప్రతి ఒక్కరూ టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి వరద రాజురెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి మాట్లాడుతూ బీసీ సంఘాలు, యాదవ కులస్తుల నుండి బలమైన నాయకుడు చల్లా రాజగోపాల్ యాదవ్ టిడిపిలో చేరడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర నాయకులు వివిఎస్ ముక్తియార్, ఇవి సుధాకర్‌రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు పలువురు టిడిపిలోకి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని ఢాంఖాన్‌పల్లెకు చెందిన వైసిపి నాయకులు గడ్డం గంగి నాయుడు, నాగపట్నం గ్రామానికి చెందిన తలుపుల మురళి అనుచర వర్గానికి చెందిన వారు శుక్రవారం సాయంత్రం టిడిపిలో చేరనున్నట్లు ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మైదుకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

అధికారంలోకొస్తే వృద్ధులకు రూ.4 వేలు పింఛను

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధికారంలోకి వస్తే లబ్ధిదారులకు ఇంటి వద్దనే రూ.4 వేలు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆ పార్టీ నాయకుడు నామా వేమకుమార్ తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా అందజేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిందన్నారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆదేశిస్తే టిడిపిపై బురదజల్లే ప్రయత్నం వైసిపి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సచివాలయ సిబ్బందితో పింఛన్లను ఎందుకు పంపిణీ చేయించలేకపోతున్నారని ప్రశ్నించారు. సీఎం జగన్ కొద్దిరోజుల క్రితం తనకు కావలసిన కాంట్రాక్టర్లకు డబ్బులు పంచి ఖజానాను ఖాళీ చేశారని తప్పుపట్టారు. వాలంటీర్లను రాజీనామా చేయించి వైసిపి నాయకులు సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన 30 పథకాలను జగన్‌రెడ్డి రద్దుచేసి లబ్ధిదారుల ఉసురు పోసుకున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న వేమకుమార్

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని చల్లవసాయపల్లె గ్రామపంచాయతీలోని మనేరాంపల్లి గ్రామంలో వైసిపి నాయకులు పెద్ద భోగాది, చిట్టిపోయిన సుబ్బకృష్ణ, ఆంజనేయులు, గంగాధర్, భాస్కర్, బాలయ్య, గంగరాజు, వారి అనుచర వర్గం, కుటుంబ సభ్యులు టిడిపిలో చేరారు. మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, జనసేన మైదు కూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్ర, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాచనూరు సుబ్బరాయుడు, రాంబాబు, హుస్సేనా, వహాబ్, సంజీవరెడ్డి మల్లయ్య, రఘునాథ నాయుడు, ప్రతాప్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A.NO. /202
O.S.NO.659/2021

Reddannagari Samba Siva Reddy @ Yeturu Samba Siva Reddy S/o Gangi Reddy residing at D.No.41/97-10-3-1, Bharathibar Street, Sankara puram, Kadapa. and now at America. Represented by his General Power Of Attorney Holder C.Venkata Ramana Reddy, S/o Nagireddy, 45 Years, Business, Residing at D.No.41/679, Upstairs, Sankarapuram, Kadapa.

...Petitioner/Plaintiff

Vs

1. B.Kiran Prakash Rao, S/o B.Viswanatha Rao, aged about 50 years, foster in church,
2. Dr.B.Sanjay Kumar, S/o B.Viswanatha Rao, aged about 45 years, BDS Doctor,
3. B.Ashok @ Prasaanth , S/o B.Viswanatha Rao, aged about 40 years, Engineer,

All are residing at D.No:12/27, Thogata Veedi, Mariyapuram, Kadapa. and now Residing with their Son, Dr.B.I.Sanjay Kumar, B.Ds., D.No: 66/81-13, upstairs, Mariyapuram, Kadapa. Ph: 8374795814.

...Respondents 3 to 5/Defendants 3 to 5

NOTICE TO RESPONDENTS 3 to 5 / DEFENDANTS 3 to 5

Whereas the petitioner filed the above petition for adding you as defendants 3 to 5 to the suit proceedings being the LR's of B.Viswanatha Rao and if you have got any objection, you have to appear before the Hon'ble Court on 08/04/2024 at 10.30AM. failing which the matter will be decided Ex-Parte.

K.KRISHNA MURTHY,
B.A., B.L.,
Advocate for the Petitioner/Plaintiff
KADAPA.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA
I.P.No. 9 of 2024

Darisa Naga Raju, Son of Darisa Nageeswara Rao, Hindu, aged about 45 years, Business, residing at Door No: 17/386, B.K.M. Street, Kadapa city.

...Petitioner/Creditor

Vs

RESPONDENTS/DEBTORS - TRANSFEROR & TRANSFEREE :-

1) Raagala vijitha, Aadhaar No: 5925 9950 4357, Pan No: BBE PR0086F, Wife of Katta Venkateswarulu, D/o Raagala Settha Ramaiah, Hindu, aged about 38 years, resident of Door No: 75/25-7, 8th lane, Vijaya Durga Colony, near Built-up, Kadapa city, now residing and available at Beside Dharmaiah House, Somarajupalli Village, Indukurpeta Mandal, Nellore District.

Katta Venkateswarulu, Pan No: Bkspk 4411n, Son of Katta Sama Ramaiah, Hindu, aged about 45 years,working as Professor in Yogi Vemana University, Kadapa city, residing at resident of Door No: 75/25-7, 8th lane, Vijaya Durga Colony, near Built-up, Kadapa city.

...Respondents/Debtors Transferor & Transferee

NOTICE OF RESPONDENTS/DEBTORS UNDER SECTION 9 OF PROVISION OF INSOLVENCY ACT 1920

Whereas the Petitioner/Creditor filed the Insolvency petition against both of you being Respondents/debtors/transferor & transferee to Adjudicate the 1st Respondent as Insolvent, by Set-aside/annulling the Registered sale deed dated: 01-02-2024, vide document No: 1259/2024 executed by 1st Respondent infavour of 2nd Respondent in respect of schedule property and the creditor insolvency Petition stands posted on 16-04-2024, therefore you being the **Respondents/debtors** here by instructed to appear before the Hon'ble court on 16-04-2024 at 10-30 A.M. personally or through an Advocate, failing which the matter will be decide as Ex-parte.

Advocates for Petitioner/creditor

SCHEDULE

Sri Potti Sreeramulu Nellore Registration District area, Nellore Sub-District, Nellore Municipal Corporation Area, (Nellore city) vacant site property situated at Vadarupalli vide Survey No: 5/1, lay out approved by Kondayapalli Gram Panchayat vide P.R.No: 4 dated: 05-04-1970 vide plan mentioned "Jaya Nagar colony" vide its C block, Plot No: 301 an extent of 33 Ankanamas 24 Square feets or 266.66 Square yards vacant site property, bounded By:-

East: Site of plot No: 275 and its side extent 60 feets, West: 30 feets width lay out Road its side extent 40 feets, North: lay out Road its side extent 60 feets, South: Site of plot No: 275 and its side extent 60 feets, in between the boundaries an extent of 33 Ankanamas 24 Square feets or 266.66 Square yards vacant site property, with all easimentary rights, covered under Registered sale deed dated: 30-03-2013, vide document No: 3565/2013 stands on the name of 1st Respondent at present she transferred upon her husband's name Katta Venkateswarulu i.e. 2nd Respondent under Registered sale deed dated: 01-02-2024, vide document No: 1259/2024.

//By order of the Hon'ble Court//

S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
advocates for Petitioner/creditor